నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 1, 2023 | MEDAK | పేజీలు PAGES : 12


## ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## ఎంపీపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్న ప్రజలు

- ఇంతటి దారుణానికి ఒడిగడుతారా అని ఆక్రోశం
- కాంగ్రెస్ పార్టీ కీచకుడు పాల్పడ్డ దుశ్చర్యతో ఉలిక్కిపడ్డ దుబ్బాక
- ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు, మృత్యుంజయ హోమాలు
- సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో సేవలు
- మంత్రి హరీశ్‌రావు సన్నిహితుడిగా పేరు
- నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలు
- సొంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు
- ఆయనను తలుచుకుంటున్న మెదక్ పార్లమెంట్ ప్రజలు

మధ్య పేజీల్లో..



దుబ్బాకలో దివ్యాంగులకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తన సొంత డబ్బులతో దివ్యాంగురాలికి స్కూటీ అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

# సౌమ్యుడు.. సేవాతత్పరుడు

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి సౌమ్యుడు, మృదుస్వభావి అని పేరుంది. ప్రజల మధ్య ఉండే నాయకుడని ఆయనకు గుర్తింపు ఉంది. అలాంటి మంచి మనిషిపైన హత్యాయత్నం జరగడం దుబ్బాక నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఎవరు ఏమన్నా పట్టించుకోకుండా తనపని తానే చేసుకుంటూ పోయే ఇలాంటి మనిషిపై దాడి చేయడానికి చేతులు ఎలా వచ్చాయంటూ ప్రశ్నిస్తున్నారు. చీమకైనా హానిచేయని మంచి మనసున్న నాయకుడని, ఎవరి వద్ద రూపాయి ఆశించకుండా నిస్వార్థంతో ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడుతున్నారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే కొత్త ప్రభాకర్‌రెడ్డి సేవాభావాన్ని చాటుకుంటూ సమాజసేవలో ముందున్నారు. కేపీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి 2007 నుంచి దుబ్బాక నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సొంతంగా డబ్బులు ఖర్చుచేసి యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, పోటీ పరీక్షల అభ్యర్థులకు భోజనం పెట్టించి ఉచితంగా కోచింగ్ ఇప్పించారు. ఇన్ని మంచి పనులు చేసిన కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని అందరూ ఖండిస్తున్నారు. – సిద్దిపేట ప్రతినిధి/దుబ్బాక, అక్టోబర్ 31(నమస్తే తెలంగాణ)

# నీరాజనం

ప్రచారానికి శ్రీకారం చుట్టిన సునీతా లక్ష్మారెడ్డి

- మాసాయిపేట మండలం రామంతాపూర్ నుంచి ప్రారంభం
- భారీ గజమాలలతో సత్కారం
- మంగళ హారతులతో మహిళల స్వాగతం
- పటాకులు, డప్పుచప్పుళ్ల హోరు
- పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, చైర్మన్ దేవేందర్‌రెడ్డి

8



రామంతాపూర్‌లో గజమాల వేసిన నేతలు

# ఆగ్రహ జ్వాలలు

- భగ్గుమన్న గులాబీదండు
- హత్యా రాజకీయాలపై ఆగ్రహం
- దుబ్బాక నియోజకవర్గంలో బంద్ ప్రశాంతం
- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు
- గ్రామాల్లో ర్యాలీలు, రాస్తారోకోలు
- ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు, మిన్నంటిన ఆందోళనలు
- ఎంపీ త్వరగా కోలుకోవాలని పూజలు, హోమాలు
- చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు

మధ్య పేజీల్లో..



సిద్దిపేట జిల్లా దుబ్బాకలో నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారి

# మైనంపల్లికి మెదక్ గిప్పుడు గుర్తుకొచ్చిందా..

టికెట్లు అమ్ముకునే పార్టీ కాంగ్రెస్



నందగోకుల్ గ్రామానికి వచ్చిన పద్మాదేవేందర్‌రెడ్డిని ఆప్యాయంగా హత్తుకున్న మహిళ

- 13 ఏండ్ల సంది నియోజకవర్గం గుర్తుకు రాలేదు
- ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోతం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక గతే
- కరోనా సంక్షోభంలోనూ సంక్షేమం ఆగలేదు..
- సీఎం కేసీఆర్ కృషితో కులవృత్తులకు జీవం
- పేదలకు సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్
- ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలి
- మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- నిజాంపేట మండలంలో విస్తృతంగా ప్రచారం

3

# బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి

- అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- విద్య,వైద్యానికి పెద్దపీట
- జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత
- మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి
- లింగారెడ్డిపేటలో ఇంటింటా ప్రచారం

3



లింగారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతా, ఎలక్షన్‌రెడ్డి,భూపతిరెడ్డి